# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ గురువారం 28-9-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 46 పేజీలు:6 వెల: రూ.1/-


## రాకెట్లు, శాటిలైట్లే కాదు..అంతరిక్షంలో అపార అవకాశాలు : ఇస్రో చీఫ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27: భారత అంతరిక్ష రంగంలో అప్లికేషన్, సర్వీసులు, తయారీ విభాగాల్లో అపార అవకాశాలున్నాయని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ బుధవారం పేర్కొన్నారు. మనం అమృత్ కాలంలో అడుగుపెట్టిన క్రమంలో మన ఎకానమిలో స్పేస్ రంగం వాటా పెరిగిందని స్పష్టం చేశారు. ఇది కేవలం రాకెట్ల తయారీ, శాటిలైట్ల నుంచే కాకుండా భారత్‌లో అప్లికేషన్ల నిర్మాణం, సర్వీసులు, తయారీ విభాగాల నుంచి అపార అవకాశాలు, సామర్థ్యం అందివస్తున్నాయని తెలిపారు.

ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఐమా) 50వ జాతీయ నిర్వహణా సమ్మేళనాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ సోమనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. స్పేస్ రంగం ద్వారా చేపడుతున్న హైపర్‌లోకల్ వాతావరణ అప్‌డేట్ సేవలు, మ్యాప్ సర్వీసులు, రిమోట్ సెన్సింగ్, కమ్యూనికేషన్ అప్లికేషన్స్ వంటివి ముందుకు వచ్చిన తీరును ఉదహరించారు.

ఈ దిశగా మనం సరైన ఇకోసిస్టమ్‌ను సృష్టిస్తున్నామని ఇస్రో చీఫ్ పేర్కొన్నారు. ఇక భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ మొత్తం జీడీపీలో 1.8 శాతంగా ఉంటుందని అంచనా. అంతరిక్ష రంగంలో మైనింగ్ రేర్ మెటల్స్, మినరల్స్, స్పేస్ రియల్ ఎస్టేట్, మేడిన్ స్పేస్ ప్రోడక్ట్స్ వంటి అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

## వెండి ఆభరణాల కొనుగోలులో నాణ్యతా మోసాలు



హైదరాబాద్ సెప్టెంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); మసాబ్ టాంక్ రెడ్ క్రాస్ సమావేశం హాలులో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్ మార్కింగ్ విధానం పై వినియోగదారుల చైతన్య సదస్సు జరిగింది. రెడ్ క్రాస్ చైర్మన్ మామిడి భీం రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథిగా సిసిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి, సిసిఐ గౌరవ సభ్యులు దొంతి శిల్పారెడ్డి, సౌత్ రాష్ట్రాల సంయుక్త కార్యదర్శి డా. హరిప్రియా రెడ్డి లు పాల్గొన్నారు. మహిళలు ఎక్కువ శాతం బంగారు, వెండి ఆభరణాల కొనుగోలు లో నాణ్యతా పరంగా మోసపోతుంటారని, కాబట్టి వారికి బంగారు, వెండి ఆభరణాలపై బిఐఎస్ హాల్ మార్కింగ్ మరియు హుచ్ యుఐడి విధానాలపై అవగాహన తప్పనిసరి అని సాంబరాజు చక్రపాణి అన్నారు. (సిసిఐ) రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత పండుగల సందర్భంగా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బంగారు ఆభరణాలపై హాల్ మార్కింగ్ ముద్ర నాణ్యత కు గుర్తు అని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు మామిడి భీం రెడ్డి మాట్లాడుతూ, ప్రతీ కొనుగోలు కు తప్పనిసరి గా రశీదు తీసుకోవాలని వినియోగదారులకు సూచించారు. సిసిఐ ఆధ్వర్యంలో మహిళలకు వినియోగదారుల హక్కుల పరిరక్షణ పై శిక్షణా శిబిరాల ఆవశ్యకత ఉన్నదని తెలిపారు. అనంతరం హాల్ మార్కింగ్ విధానం లో వినియోగదారుల రక్షణ కు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శప్రాయుడు.. పౌర సంబంధాల శాఖ డైరెక్టర్



హైదరాబాద్, సెప్టెంబర్ 27:తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంతరం తపించి, తొలి తరం ఉద్యమ కారుడిగా అందరికీ ప్రేరణగా నిలిచారని సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ బి. రాజమౌళి అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా బుధవారం మాసబ్ టాంక్ లోని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనేక ఆటుపోట్లను ధైర్యంగా ఎదుర్కొని తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా ఆచార్య ఆత్రేయ కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాడారని కొనియాడారన్నారు.

ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు నాగయ్య కాంబ్లే, మీడియా అకాడమీ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, సంయుక్త సంచాలకులు శ్రీనివాస్, ఆర్ఐ ఈ రాములు, జయ రామ్మూర్తి, ఉప సంచాలకులు మధుసూదన్, వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, హష్మీ , ప్రసాదరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు హాజరై ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు.

### నేటి కందం- నేటికి అందం

కం॥ అందరికి సమాచారము
నందెడి యుక్తి హక్కు గల దవనీతలపై
సుందర మగు వాసేలాను - దా
పొందించిన శ్రీదినంబు పుణ్యదినంబౌ !!



-రాధశ్రీ
సెల్:9494481210

( సెప్టెంబర్ 28 సమాచారం పొందేహక్కు దినం..

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చరిత్రలో నిలిచిపోతాయి : మంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్, సెప్టెంబర్ 27:తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవిని గడ్డి పోచలా వదిలేసిన నిబద్ధత గల రాజకీయవేత్త, తెలంగాణ స్వాంత్రంత్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బాపూజీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో గల తన క్యాంప్ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య ఉద్యమం, నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నాడు.

ఆసిఫాబాద్ నుంచి శాసనసభ్యుడిగా అనేక సార్లు ఎన్నికై హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించాడని పేర్కొన్నారు. నిఖార్సయిన తెలంగాణ వాది బాపూజీ అని కొనియాడారు. 97 యేండ్ల వయస్సులో కూడా తెలంగాణ కోసం పరితపించి మలి దశ ఉద్యమాలలో పాల్గొన్నారు.

తన జల దృశ్యాన్ని ఉద్యమాలకు అడ్డాగా మార్చిన త్యాగశీలి, రాష్ట్ర చేనేత సహకార రంగానికి అనేక సేవలు చేశారన్నారు. స్వరాష్ట్రం కోసం 75ఏళ్లు ఉద్యమం చేశారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కొరకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయ ఏర్పాటుకు తాను వుంటున్న జల దృశ్యాన్ని అప్పగించిన మహోన్నత వ్యక్తి గా కొండా లక్ష్మణ్ బాపూజీ చరిత్రలో నిలిచిపోతారు.

## తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

### -బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత
### - టీఎస్ హెచ్ డి సి చైర్మన్ చింతా ప్రభాకర్





సంగారెడ్డి, సెప్టెంబర్ 27(నేటి నిజం ప్రతినిధి) ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ 108 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఫల పరిశోధన కేంద్రం వద్ద గల ఆయన విగ్రహానికి రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తిదాతయని అన్నారు. మహనీయుల సేవలు,చరిత్రను భావితరాలకు తెలియజేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే మహనీయుల జయంతి, వర్ధంతులను ప్రభుత్వంఅధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు.

### అనంతరం

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ( పాత జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ) ఏర్పాటుచేసిన ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతోత్సవ కార్యక్రమంలో టీఎస్ హెచ్ డి సి చైర్మన్ చింతా ప్రభాకర్, జడ్పిసిఈఓ, డిఆర్ఓ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### ఈ సందర్భంగా జడ్పీ సీఈవో ఎల్లయ్య

మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ పాత్ర పోషించారని, అందరూ వారి సేవలను స్మరించుకోవలసిన ఆవశ్యకత ఉందన్నారు.

1969వ సంవత్సరంలో తొలి దశ పోరాటం లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారి సేవలను కొనియాడారు.

### డిఆర్ఓ నగేష్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, వారి జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని, మానవీయ విలువలు, సంస్కృతి, నైతిక విలువలు ,ఆదర్శ వ్యక్తి త్వం కలిగిన వ్యక్తని కొనియాడారు.

ఆయన తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మాకం మల్లేశం, ప్రధాన కార్యదర్శి కొప్పెరి వెంకట హరి హర కిషన్, కోశాధికారి పోల పుండరీకం, ముఖ్య సలహాదారు గొంట్యాల పండరి, ఉపాధ్యక్షులు నక్క రాఘవులు, యాగ్ని మురళి, బూస మల్లేశం, ఉడుత ఆనంద్ కుమార్, మునిపల్లి విశ్వనాథం, మహిళా అధ్యక్షురాలు భోగ విజయలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ లక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొడపాక యాదగిరి,నక్క కృష్ణమూర్తి, బలభద్ర విద్యాసాగర్, చెన్న బాలకిషన్, సహాయ కార్యదర్శి గంజి జానకిరామ్, వడిగచర్ల కిషన్, తాటికొండ అశోక్, శ్రీధర్, నరసింహులు, కృష్ణ, పాముల రాజు, సంగపురం రాజేంద్రప్రసాద్, బీరా యాదవ్, మాణిక్యం, రమేష్ గౌడ్, కూన వేణుగోపాల్, విద్యార్థులు, బిసి సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెయింట్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం



చండీఘడ్ , సెప్టెంబర్ 27: పంజాబ్‌లోని మొహాలి జిల్లా కురాలి గ్రామంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గ్రామంలోని పెయింట్ ఫ్యాక్టరీలో బుధవారం అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో ఐదుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్లో ఒకరిని మొహాలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మిగిలినవారిని సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మొహాలి, రూపార్ జిల్లాల నుంచి అయిదు అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నాయని అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించిందని, ఆ ప్రాంతమంతా మంటలు ఎగిసిపడటంతో దట్టమైన పొగ వ్యాపించిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెలుగుచూడాల్సి ఉంది.

## ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ ఎన్నారైల బృందం భేటీ



హైదరాబాద్, సెప్టెంబర్ 27:సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ల బిల్లుపై ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితమే పార్లమెంట్‌లో బిల్లు పెట్టారని బీఆర్ఎస్ ఎన్నారైల బృందం పేర్కొంది.

మహేష్ బిగాలా ఆధ్వర్యంలో బుధవారం వివిధ దేశాల ఎన్నారైలు మహేష్ తన్నీరు, చందు తల్లా, హరీష్ రెడ్డి, సురేష్ కలిసి ఎమ్మెల్సీ కవితను అభినందించారు. అలాగే వివిధ అంశాలపై వారు చర్చించారు.

ఎన్నారైలు మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల నుంచి పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అలుపెరగని పోరాటం చేశారని, దాని ఫలితంగానే పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టారని తెలిపారు.

ఈ బిల్లు ద్వారా చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయన్నారు.

రాబోయే ఎన్నికల్లో అమెరికాలోని ఎన్నారైలందరు వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా బీఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాల్ని ప్రజలలోకి తీసుకెళ్తామని, అలాగే ఎన్నారైల తరపున ఎన్నికల ప్రచార ప్రణాళికను సిద్ధం చేశారని అన్నారు.

వివిధ దేశాల ఎన్నారైలు ప్రత్యక్షంగా ఎన్నికల ప్రచారములో టెలీఫోనిక్ కాంపెయిన్ లతో ప్రజల్లోకి పాల్గొంటారని అలాగే సోషల్ బీఆర్ఎస్ పథకాలను తీసుకెళ్తామని మీడియా క్యాంపెయిన్ అండ్ తెలిపారు.

## సీఎం కేసీఆర్ సింగరేణి పక్షపాతి : ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్, సెప్టెంబర్ 27: సీఎం కేసీఆర్ సింగరేణి సంస్థకి ప్రక్షపాతి అని, ఉద్యోగులు, కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను ప్రైవేటీకరించి నిర్వీర్యం చేయాలన్న కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలను అడ్డుకున్నారని గుర్తు చేశారు. సింగరేణ సంస్థ లాభాల్లో 32 శాతం వాటాను కార్మికులకు పంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో బుధవారం టీబీజీకేఎస్ సంఘం నాయకులు కవితను హైదరాబాద్‌లో కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించిన సింగరేణి కార్మికులను సీఎం కేసీఆర్ ఎప్పుడూ మరచిపోబోరని తెలిపారు. అవకాశం ఉన్న ప్రతిసారి కార్మికులకు ప్రయోజనాలు కల్పిస్తున్నారని చెప్పారు. కార్మికులకు అత్యధిక బోనస్ ప్రకటించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, 2014లో 18 శాతం బోనస్ ఉండగా..2022 నాటికి 30 శాతానికి పెంచామని, ఈ సారి 32 శాతానికి పెరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

సింగరేణి కార్మికుల సంక్షేమానికి, అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పాటు పడుతుందని, తమ పార్టీ అన్ని విధాలుగా కార్మికులకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జనరల్ సెక్రెటరీ మిరియాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య మరియు టీబీజీకేస్ నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కుంభవృష్టి ..ట్రాఫిక్ అస్తవ్యస్తం -చెరువులుగా మారిన రోడ్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 27:హైదరబాద్ లో నేటి సాయంత్రం నుంచి వర్షం కుమ్మేస్తున్నది.. ఉదయం నుంచి ఎండకాస్తుండగా,సాయంత్రం ఆకస్మికంగా మేఘాలు కమ్ముకున్నాయి .. మోస్తరుగా ప్రారంభమైన వర్షం ఆ తర్వాత విశ్వరూపం చూపింది.. గంట నుంచి ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో భాగ్యనగరంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అబిడ్స్,కోఠి, హుస్సేన్ సాగర్ ఎల్బీనగర్, లకిడీకాపూల్, అమీర్ పేట్, ఖైరతాబాద్, ఛార్మినార్, సికింద్రాబాద్,ఉప్పల్ , కూకట్‌పల్లి, హైదర్నగర్, మూసాపేట, అల్విన్ కాలనీ, కేపీహెచ్‌బీ కాలనీ, కుషాయిగూడ, కాప్రా, ఏఎస్రావు నగర్, నిజాంపేట, బాచుపల్లి, ప్రగతినగర్లో వర్షం భారీగా పడుతున్నది

వర్షపు నీటితో రోడ్లన్ని చెరువులుగా మారాయి.. కాలనీలు , పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి.. రోడ్లపై మోకాటిలోతులో వర్షం నీరుచేరడంతో వాహనదారులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. వర్షానికి సంబంధించి జీహెచ్‌ఎంసీ అధికారులు స్మార్ట్ఫోన్లకు మెస్సేజ్ ద్వారా అలర్ట్ చేశారు. డిజాస్టర్ మేనేజ్ మెంట్ రంగంలోకి దిగి వర్షపు నీటిని తొలగించే పనిలో పడ్డాయి.. పోలీసులు ట్రాఫిక్ ను పునరిద్దరించే చర్యలు చేపట్టారు.. వర్షం ఇప్పటికీ తగ్గకపోవడంతో అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాల్సిందిగా కోరారు..

## ఆసియా గేమ్స్‌లో మెరిసిన తెలంగాణ బిడ్డ ఈషా సింగ్.. హర్షం వ్యక్తం చేసిన కేసీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 27: చైనాలో జరుగుతున్న ఆసియా గేమ్స్-2023 పోటీల్లో తెలంగాణ బిడ్డ మెరిసింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ టీం ఈవెంట్ (షూటింగ్)లో ఈషా సింగ్ బృందం స్వర్ణ పతకం సాధించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఈషా సింగ్ బృందం 1,759 పాయింట్లతో భారత్‌కు గోల్డ్ మెడల్ సాధించి, టీమ్ స్పిరిట్‌ను చాటిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అమలుచేస్తున్న పటిష్ట కార్యాచరణే జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికల్లో తెలంగాణ క్రీడాకారులు కనబరుస్తున్న ప్రతిభకు నిదర్శనమని సీఎం అన్నారు. తెలంగాణ క్రీడాకారులు రానున్న రోజుల్లో మరెన్నో పతకాలు సాధించి, తెలంగాణ ఖ్యాతిని జగద్వితం చేయాలని సీఎం ఆకాంక్షించారు.

## మంచిర్యాల జిల్లాలో 465 కిలోల గంజాయి పట్టివేత

హైదరాబాద్, సెప్టెంబర్ 27:మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌లో పెద్ద ఎత్తున గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఒడిశా నుంచి మహారాష్ట్ర మీదుగా మంచిర్యాల జిల్లాకు అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని శ్రీరాంపూర్‌లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రామగుండం సీపీ రెమా రాజేశ్వరి ఈ మేరకు వివరాలు వెల్లడించారు. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా చిత్రాపరి గ్రామానికి చెందిన డ్రైవర్ జగబంధు క్రిసాని(22), చిత్రాసేన్ క్రిసాని(23) ట్రాక్టర్‌లో ఈ నెల 23న గంజాయిని తీసుకొస్తున్నారు.

శ్రీరాంపూర్‌లో జాతీయ రహదారిపై ట్రాక్టర్ టైర్ పంక్చర్ అయ్యింది. దీంతో నిందితులు ట్రాక్టర్‌ను వదిలి పారిపోయారు. పెట్రోలింగ్ పోలీసులు ట్రాక్టర్‌ను శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆతర్వాత ట్రాక్టర్ లో తనిఖీ చేయగా, సిమెంట్ ఇటుకల కింద 93 గంజాయి ప్యాకెట్లు కనిపించాయి. 465 కిలోల గంజాయిగా గుర్తించి, దీని విలువ సుమారు రూ.93 లక్షల వరకు ఉంటుందని నిర్ధారించారు. ట్రాక్టర్‌లో దొరికిన పత్రాల ఆధారంగా నిందితులను గుర్తించారు.వెంటనే ఒడిశాకు వెళ్లిన ఒక బృందం ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ట్రాక్టర్ యజమాని చిత్రసేన్ క్రిసాని, అతడి సోదరుడు జగబంధును అరెస్ట్ చేశారు. ఈశ్వర్, గురు క్రిసాని కోసం గాలిస్తున్నారు. గంజాయి, ట్రాక్టర్, 2 సెల్ ఫోన్లు, నిందితుల అరెస్ట్‌ను రామగుండం సీపీ రెమా రాజేశ్వరి చూపించారు. డీసీపీ సుధీర్ రామ్‌నాధ్ కేకేన్, జైపూర్ ఏసీపీ మోహన్ ఉన్నారు.

# రేబిస్ కేసులు భారత్‌లోనే అధికమా?!

(28 సెప్టెంబర్ 'ప్రపంచ రేబిస్ దినం' సందర్భంగా)

రేబిస్ వ్యాధిని నివారించడానికి అనగాహనలు కల్పించడంతో పాటు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలను సామాన్య జనానికి వివరించే లక్ష్యంగా 2007 నుంచి ప్రతి ఏట 28 సెప్టెంబర్‌న ప్రపంచ దేశాలు 'ప్రపంచ రేబిస్ దినం' పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రథమ రేబిస్ టీకాను రూపొందించిన ప్రముఖ కెమిస్ట్, మైక్రోబయాలజిస్ట్ 'లూయిస్ పాశ్చర్' వర్ధంతి సందర్భంగా 28 సెప్టెంబర్‌న 'ప్రపంచ రేబిస్ దినం' నిర్వహిస్తున్నాం. సురక్షిత జంతు మరియు మానవ టీకాలు అందుబాటులో ఉన్నందున రేబిస్‌ను నివారించుట చాలా తేలిక అని సభ్య సమాజానికి పిలుపు ఇవ్వడం జరుగుతోంది. 'ప్రపంచ రేబిస్ దినం-2023' నినాదంగా 'ఒకరి కోసం అందరం : అందరికీ ఒకే ఆరోగ్యం (ఆల్ ఫర్ వన్ : వన్ హెల్త్ ఫర్ ఆల్)' అనే అంశాన్ని తీసుకున్నారు. రేబిస్ వ్యాధి పట్ల ప్రజల్లో భయం, తప్పుడు సమాచారం, అవాస్తవ భ్రమలు, దురభిప్రాయాలు అనాదిగా నెలకొని ఉన్నాయి. వీటిని పక్కన పెట్టి రేబిస్ పట్ల వాస్తవ అవగాహన కల్పించి, జంతువులకు (ముఖ్యంగా కుక్కలకు) టీకాలు వేయించి, రేబిస్‌ను పూర్తిగా నివారించవచ్చని నమ్మకాన్ని కలిగించాలి. రేబిస్ వ్యాధి 99 శాతం ప్రాణాంతకమే అయినా 100 శాతం నివారించదగింది.

### 2030 నాటి జీరో రేబిస్ మరణాలు సాధ్యమా..!

రేబిస్ పట్ల మనకున్న అవగాహనను సమాజంతో స్పష్టతతో పంచుకోవడం, అన్ని వీధి కుక్కలకు టీకాలు ఇప్పించడం, వీధి కుక్కల జనాభాను నియంత్రించడం, భయాన్ని వీడి రేబిస్‌ను నియంత్రించడం జరగాలి. ఐరాస లక్ష్యాల్లో 2030 నాటికి 'జీరో రేబిస్ మరణాల' స్థాయికి చేరాలని సూచించారు. గ్లోబల్ అలియాన్స్ ఫర్ రేబిస్ కంట్రోల్, డబ్ల్యూహెచ్ఓ, వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ ఆనిమల్ హెల్త్, యుయస్ సిడిసి సంస్థల సౌజన్యంతో ప్రపంచ రేబిస్ దినం కార్యక్రమాలు నిర్వహిస్తారు. రేబిస్ వ్యాధితో ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనే 95 శాతం మరణాలు నమోదు అవుతున్నాయి. ప్రజల్లో కనీస అవగాహన లేకపోవడంతో పేద దేశాలు రేబిస్ వలలో చిక్కడం కనిపిస్తున్నది. కుక్కలను ఇంటి ఆవరణలకే పరిమితం చేయడం, సాదు కుక్కలన్నింటికీ టీకా వాయించడం, వీధి కుక్కలకు విధిగా టీకా వేయించడం, వీధి శునకాల జనాభాను నియంత్రించడం, కుక్క కాటు వేసిన 15 నిమిషాల్లోపు నీటితో గాయాన్ని శుద్ధి చేయడం, వెంటనే ఆంటీ-రేబిస్ టీకాల పూర్తి డోసులను తీసుకోవడంతో రేబిస్ కారణ మరణాలను నివారించవచ్చు.

### భారత్‌లో రేబిస్ స్థితి :

రేపిస్ వ్యాధి 150కి పైగా దేశాల్లో బయట పడుతున్నది. ప్రపంచ రేబిస్ కేసుల్లో 40 శాతం వరకు ఇండియాలోనే కనిపిస్తున్నాయి. రేబిస్ వ్యాధితో ప్రపంచవ్యాప్తంగా 59,000 మంది, భారత్‌లో ప్రతి ఏట కనీసం 20,000 మరణిస్తున్నారు. రేబిస్‌తో మరణించే వారిలో 36-40 శాతం మంది 15 ఏండ్ల లోపువారు కావడం విచారకరం. కుక్క కాటు అతి ప్రమాదకరమని సామాన్యులకు తెలియక నిర్లక్ష్యం చేసి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. అన్ని రకాల కుక్కలకు టీకా ఇప్పించడంతో పాటు కుక్క కరిచిన వ్యక్తి వెంటనే వైద్య సూచనలు పాటిస్తూ టీకాల పూర్తి డోసు తీసుకోవాలి. 100 శాతం నివారించగల రేబిస్ వ్యాధి మన నిర్లక్ష్యంతోనే ప్రాణాంతకంగా మారుతున్నదని తెలుసుకోవాలి. కుక్క కాటుతో మాత్రమే కాకుండా పిల్లులు, గబ్బిలాలు, ముంగిసల కాటు లేదా గీరడం వల్ల కూడా రేబిస్ వస్తుందని మరువరాదు.

రేబిస్ వ్యాధి వల్ల జ్వరం, బలహీనత, తల నొప్పి, ఉద్రేకం, గందరగోళం, మస్తిష్క లోపం, నీటిని చూస్తే అతిగా (హైడ్రోఫోబియా) భయపడడం లాంటి వివిధ రోగ లక్షణాలు కనిపిస్తాయి. భారత్‌లో దాదాపు 40 మిలియన్ల వీధి కుక్కలు ఉండగా, వీటికి టీకా వేయించడం ప్రభుత్వ యంత్రాంగాలకు అతి సవాలుగా నిలుస్తున్నది. దక్షిణ భారతంలో వీధి కుక్కలను పట్టించి దూరంగా వదిలేయడం, విష ప్రయోగం చేయడం లాంటి చర్యలతో వాటి జనాభా పడిపోతున్నది. దేశంలో 70 శాతం మంది రేబిస్ పదాన్ని వినలేదని, 30 శాతం మందికి మాత్రమే కాటు వేసిన చోటును శుభ్రపరచడం గూర్చి తెలుసు అని నిర్ధారించారు.

రేబిస్ పట్ల అవగాహన కల్పించే నిమిత్తం భారత ప్రభుత్వం 'జాతీయ రేబిస్ నియంత్రణ కార్యక్రమాన్ని' తీసుకువచ్చింది. దాదాపు 50 శాతం ప్రభుత్వ వైద్యశాలల్లో రేబిస్ టీకాలు నిలువ లేకపోవడం కూడా మరో సవాలుగా నిలుస్తున్నది. అత్యంత ప్రాణాంతక రేబిస్ పట్ల మౌలిక అవగాహనను కలిగి, రేబిస్ మారణాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం. కుక్క కాటుకు అవగాహనతో చెప్పు దెబ్బ కొడదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# ప్రథమ స్థానం పొందిన తండ హర్షిని



మహబూబాబాద్, సెప్టెంబర్ 27:(నేటినిజం ప్రతినిధి): ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో ప్రథమ స్థానం పొందిన జెడ్పిఎస్ఎస్ చెర్లపాలెం పాఠశాల పదవ తరగతి విద్యార్థిని తండ హర్షినికి జిల్లా కలెక్టర్ శశాంక చేతుల మీదుగా ప్రశంషా పత్రం మరియు మెమెంటో అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, డిఆర్డిఓ సన్యాసయ్య, చెర్లపాలెం హై స్కూల్ హెడ్ మాస్టర్ మంకాలి బుచ్చయ్య, పాఠశాల ఉపాధ్యాయులు చందా రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్మాత సేవలో తమిళనాడు మాజీ సీఎం పలనీస్వామి



అమరావతి, సెప్టెంబర్ 27:విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై ఉన్న జగన్మాత సేవలో తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి పలని స్వామి పాల్గొన్నారు. బుధవారం ఇంద్రకీలాద్రి పై అమ్మవారిని దర్శించేందుకు వచ్చి వచ్చిన తమిళనాడు మాజీ సీఎం పళనిస్వామికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శన అనంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం చేయగా, అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని చిత్రపటాన్ని ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కర్నాటి రాంబాబు ఈవో భ్రమరాంబలు అందజేశారు. ఈ సందర్భంగా పళనిస్వామి మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పవిత్రమైన ఆలయంలో రాజకీయాలు మాట్లాడనన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, జిపిఎస్ బిల్లులకు గ్రీన్ సిగ్నల్

అమరావతి, సెప్టెంబర్ 27: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో నేడు కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే బిల్లుకు ఆమోదముద్ర వేసింది.. అనంతరం జీపీఎస్ బిల్లును ఏపీ ప్రభుత్వం బుధవారంనాడు ప్రవేశ పెట్టింది. ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల ప్రయోజనాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సును పెంచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జీపీఎస్ అమలు చేయడం ద్వారా రాష్ట్ర ఖజానాపై రూ. 2500 కోట్ల భారం పడే అవకాశం ఉందని మంత్రి చెప్పారు.

ప్రభుత్వ ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తున్నారన్నారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేశామన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. 2014 నుండి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నామని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఆశా వర్కర్ల జీతాలను రూ. 10 వేలకు పెంచిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న సీపీఎస్ ను రద్దు చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో సీపీఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. సీపీఎస్ కు బదులుగా జీపీఎస్ ను తీసుకు వస్తామని ఏపీ ప్రభుత్వం ప్రకటించంది. దానికి అనుగుణంగానే అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టామన్నారు..

# జి-20 యూనివర్సిటీ కనెక్ట్ ఫినాలి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 సెప్టెంబర్ 26 వ తేదీ నాడు సాయంత్రం పూట సుమారు 4 గంటల వేళ కు న్యూ ఢిల్లీ లోని భారత్ మండపం లో జి-20 యూనివర్సిటీ కనెక్ట్ ఫినాలి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు.

జి-20 ప్రజల భాగస్వామ్యం సంబంధి ప్రచార ఉద్యమం లో దేశవ్యాప్తం గా వేరు వేరు పాఠశాలలు, ఉన్నత విద్య సంస్థ లు మరియు నైపుణ్య అభివృద్ధి సంస్థ ల నుండి రికార్డు స్థాయి లో 5 కోట్ల మంది కి పైచిలుకు యువతీ యువకులు పాలుపంచుకొన్నారు. జి-20 యూనివర్సిటీ కనెక్ట్ కార్యక్రమాన్ని జి-20 కి భారతదేశం అధ్యక్షత వహించడాని కి సంబంధించి భారతదేశ యువత లో అవగాహన ను కల్పించాలనే మరియు జి-20 కి సంబంధించిన విభిన్న కార్యక్రమాల లో వారి యొక్క భాగస్వామ్యాన్ని పెంపొందింప చేయాలనే ఉద్దేశ్యాల తో మొదలుపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో యావత్తు దేశం లో విభిన్న విశ్వవిద్యాలయాల కు చెందిన ఒక లక్ష మంది కి పైగా విద్యార్థినీ విద్యార్థులు చేరారు. భారతదేశాని కి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావడాన్ని స్మరించుకొనేందుకు ఈ కార్యక్రమాన్ని ఆరంభం లో 75 విశ్వవిద్యాలయాల లో నిర్వహించాలని పథక రచన జరిగింది. తరువాత ఈ కార్యక్రమం పరిధి ని చివర కు పూర్తి భారతదేశం లో 101 విశ్వవిద్యాలయాల కు విస్తరించడమైంది. జి-20 యూనివర్సిటీ కనెక్ట్ కార్యక్రమం లో భాగం గా దేశవ్యాప్తం గా అనేక కార్యక్రమాల ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల లో ఉన్నత విద్య సంస్థ లకు చెందిన వారు ముమ్మరం గా పాల్గొన్నారు. మొదట్లో విశ్వవిద్యాలయాల కోసం ఒక కార్యక్రమం గా మొదలైన ఈ ప్రచార ఉద్యమం త్వరిత గతి న వృద్ధి చెందుతూ పోయి మరి దీనిలో పాఠశాల లు మరియు కళాశాల లు చేరిపోయాయి. ఇది పెద్ద సంఖ్య లో శ్రోతల కు చేరువ అయిపోయింది.

జి-20 యూనివర్సిటీ కనెక్ట్ ఫినాలి లో కార్యక్రమ స్థలి కి సుమారు 3,000 మంది విద్యార్థులు , ఫేకల్టీ సభ్యులు మరియు ఈ కార్యక్రమం లో పాలుపంచుకొంటూ వచ్చిన విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్ లర్ లు తరలి రానున్నారు. దేశం అంతటి నుండి విద్యార్థులు కూడాను ఈ కార్యక్రమం లో ప్రత్యక్ష ప్రసార మాధ్యం లో జతపడనున్నారు.

# రోజ్ గార్ మేళాలో భాగంగా ప్రభుత్వ విభాగాలలో, సంస్థలలో క్రొత్తగా భర్తీ చేసుకొన్న వారికి 51 ,000 నియామక లేఖల పంపిణీ చేయనున్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:ఉద్యోగాల లోకి క్రొత్త గా నియామకం అయిన వారికి సంబంధించిన సుమారు 51,000 నియామక లేఖల ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 సెప్టెంబరు 26 వ తేదీ నాడు ఉదయం పూట పదిన్నర గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా పంపిణీ చేయనున్నారు. నూతనం గా నియామకం జరిగిన వారిని ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తారు కూడాను.

దేశవ్యాప్తం గా 46 ప్రాంతాల లో రోజ్ గార్ మేళా ను నిర్వహించడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వ విభాగాల తో పాటు గా రోజ్ గార్ మేళా కు సమర్థన ను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల లో నియామకాలు చోటు చేసుకోనున్నాయి.

దేశ వ్యాప్తం గా ఎంపిక అయిన, క్రొత్త గా నిమామకం జరిగిన టువంటి వారు వివిధ మంత్రిత్వ శాఖలు/ విభాగాల లో చేరనున్నారు. వారు చేరే కార్యాలయా లలో తపాలా విభాగం, ఇండియన్ ఆడిట్ ఉ అకౌంట్స్ విభాగం, అణు శక్తి విభాగం, రెవిన్యూ విభాగం, ఉన్నత విద్య విభాగం, రక్షణ మంత్రిత్వ శాఖ, ఆరోగ్యం ఉ కుటుంబ సంక్షేమం విభాగం, తదితర కార్యాలయాలు ఉన్నాయి. ఉద్యోగాల కల్పన కు అత్యున్నత ప్రాధాన్యాన్ని ఇచ్చే విషయం లో ప్రధాన మంత్రి వచన బద్ధత ను నెరవేర్చే దిశ లో రోజ్ గార్ మేళా ఒక అడుగు గా ఉంది. రోజ్ గార్ మేళా ఉద్యోగాల కల్పన ను పెంపొం దింప జేయడం లో ఒక ఉత్ప్రేరకం వలె పనిచేయగలదన్న భావన ఉంది. అంతేకాక యువతీ యువకుల సశక్తీకరణ తో పాటు గా దేశాభివృద్ధి లో పాలుపంచుకోవడం లో సార్థకం కాగల అవకాశాల ను కూడా ఈ రోజ్ గార్ మేళా వారికి అందిస్తుందన్న భావన సైతం ఉంది. క్రొత్త గా ఉద్యోగాల లో నియామకం జరిగిన వారు 'కర్మయోగి ప్రారంభ్' ద్వారా వారంతట వారు గా శిక్షణ ను పొందే అవకాశాన్ని కూడాను దక్కించు కోనున్నారు. 'కర్మయోగి ప్రారంభ్' అనేది ఐజిఓటి కర్మయోగి పోర్టల్ కు చెందిన ఒక ఆన్ లైన్ మాడ్యూల్. ఈ పోర్టల్ లో 680 కి పైగా ఇ-లర్నింగ్ పాఠ్యక్రమాల ను 'ఎక్కడయినా ఏ డివైస్ నుండి అయినా' నేర్చుకొనే ఫార్మేట్ లో అందుబాటు లో కి తీసుకు రావడమైంది.

# మహా గణనాథుడి లడ్డూని వేలం పాట లో దక్కించుకున్న రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ వసంత్ కుమార్



కరీంనగర్, సెప్టెంబర్ 27:(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణంలోని పాత బజార్ నంబర్ వన్ లో నెలకొల్పబడ్డా వినాయకుడి చేతిలోని లడ్డుని వేలంపాట వేశారు. రూ. 22 వేల కు లడ్డూను కైవసం చేసుకున్న కరీంనగర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ వాసి రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ కే వసంత్ కుమార్ దంపతులు దక్కించుకున్నారు. సందర్భంగా వసంత్ కుమార్ మాట్లాడుతూ వినాయకుడు లడ్డూని 9 సంవత్సరాల నుండి తను వేలం పాటలో లడ్డూనుదక్కించుకుంటున్నానని, గణనాథుడు తనకు ఇచ్చిన వరంగా భావిస్తున్నాను. తన కుటుంబ సభ్యులకు ఎంతో మేలు జరుగుతుంది అని, ఈ సంవత్సరం కూడా వేలం పాటలు లడ్డు దక్షించుకోవడంతో ఇంకా మేలు జరుగుతుంది అని తను ఆశిస్తున్నానని, అలాగే ఇక్కడికి వచ్చిన భక్తులందరూ గణనాధుని దర్శించుకున్న భక్తులందరికీ కూడా వారి కుటుంబం సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ వినాయకుడు ఆశీర్వాదం అందరికీ ఉండాలని నేను మనసారా కోరుకుంటున్నాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కేంద్రం కందిపప్పు మినుపప్పు స్టాక్ పరిమితుల కాల వ్యవధిని డిసెంబర్ 31 వరకు పొడిగించింది

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:కంది పప్పు, మినుపపప్పులకు సంబంధించి ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్, 1955 ప్రకారం ప్రభుత్వం ఇప్పటికే ఉన్న స్టాక్ పరిమితుల కాల వ్యవధిని 30 అక్టోబర్, 2023 నుండి 31 డిసెంబర్, 2023 వరకు పొడిగించింది కొన్ని స్టాక్ హోల్డింగ్ సంస్థలకు స్టాక్ హోల్డింగ్ పరిమితులను కూడా సవరించింది. ఈరోజు జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, డిపోలో హోల్‌సేలర్లు పెద్ద చైన్ రిటైలర్లతో స్టాక్ పరిమితి 200 మెట్రిక్ టన్నుల నుండి 50 మెట్రిక్ టన్నులకి తగ్గించబడింది మిల్లర్ పరిమితి గత 3 నెలల ఉత్పత్తి లేదా వార్షిక సామర్థ్యం లో 25శాతం నుండి తగ్గించబడింది. నెల చివరికి ఉత్పత్తికి ఎక్కువ లేదా వార్షిక సామర్థ్యంలో 10శాతం, వీటిలో ఏది ఎక్కువైతే అది వర్తిస్తుంది. స్టాక్ పరిమితులలో సవరణ కాల వ్యవధిని పొడిగించడం అనేది హోర్డింగ్‌ను (అక్రమనిల్వ) నిరోధించడం మార్కెట్‌కి తగినంత పరిమాణంలో కంది, మినుపప్పులను నిరంతరం విడుదల చేయడం వినియోగదారులకు సరసమైన ధరలకు కందిపప్పు మినుపపప్పు పప్పులను అందుబాటులో ఉంచడం. తాజా ఆర్డర్ ప్రకారం, అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలకు 31 డిసెంబర్, 2023 వరకు కంది, మినుపపప్పు కోసం స్టాక్ పరిమితులు నిర్దేశించబడ్డాయి. ప్రతి పప్పుకు వ్యక్తిగతంగా వర్తించే స్టాక్ పరిమితులు టోకు వ్యాపారులకు 50 మెట్రిక్ టన్నుల; రిటైలర్ల కోసం 5 మెట్రిక్ టన్నుల; పెద్ద చైన్ రిటైలర్ల కోసం ప్రతి రిటైల్ అవుట్‌లెట్ వద్ద 5 మెట్రిక్ టన్నుల డిపోలో 50 మెట్రిక్ టన్నుల; మిల్లర్లకు ఉత్పత్తి చివరి 1 నెల లేదా వార్షిక స్థాపిత సామర్థ్యంలో 10శాతం, ఏది ఎక్కువైతే అది. దిగుమతి దారులకు సంబంధించి, దిగుమతిదారులు కస్టమ్స్ క్లియరెన్స్ తేదీ నుండి 30 రోజులకు మించి దిగుమతి చేసుకున్న స్టాక్‌ను కలిగి ఉండకూడదు. సంబంధిత చట్టపరమైన సంస్థలు వినియోగదారుల వ్యవహారాల శాఖ పోర్టల్ (https://fcainfoweb.nic.in/psp)లో స్టాక్ పొజిషన్‌ను ప్రకటించాలి ఒకవేళ వారి వద్ద ఉన్న స్టాక్‌లు నిర్దేశిత పరిమితుల కంటే ఎక్కువగా ఉంటే, వారు తీసుకురావాలి నోటిఫికేషన్ జారీ చేసిన 30 రోజులలోపు సూచించిన స్టాక్ పరిమితులకు అదే విధంగా ఉంటుంది. అంతకుముందు ప్రభుత్వం, 2023 జనవరి 2న, హోర్డింగ్ నిష్కపటమైన ఊహాగానాలను నిరోధించడానికి వినియోగదారులకు స్థోమతను మెరుగుపరచడానికి కందిపప్పు, మినుముల స్టాక్ పరిమితి నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వినియోగదారుల వ్యవహారాల శాఖ రాష్ట్ర ప్రభుత్వంతో వారానికోసారి సమీక్షించబడిన స్టాక్ డిస్‌క్లోజర్ పోర్టల్ ద్వారా పప్పుల స్టాక్ పొజిషన్‌ను నిశితంగా పర్యవేక్షిస్తోంది.

### కెపిహెచ్బి కాలనీ గోకుల్ ప్లాట్స్ చౌరస్తాలో వినాయక చవితి వేడుకలు

కూకట్ పల్లి సెప్టెంబర్ 26 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కెపిహెచ్బి కాలనీ నైన్త్ పేస్ గోకుల్ ప్లాట్స్ చౌరస్తాలో గల రామరాజ్యం పార్టీ ఆఫీసులో ఘనంగా వినాయక చవితి వేడుకలు జరిగాయి పూజా వేడుకల్లో ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేబి శ్రీధర్ రామరాజ్యం పార్టీ అధ్యక్షుడు ధణేష్ జనరల్ సెక్రటరీ శ్రీదేవి కోశాధికారి శ్రీనివాస్ అడ్వైజర్ కోటేశ్వరరావు ఐపీసీ నాయకులు నందికొండ లరావు సంఘ సేవకులు రాజ్ నరసింహ గుప్త వైసిపి నాయకులు తులసి రెడ్డి మరియు భక్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రామరాజ్యం పార్టీ అధ్యక్షుడు ధణేష్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఈ వినాయక చవితి సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కూకట్పల్లి ఏరియా అభివృద్ధి చెందడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు

# కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం.. సీపీ సుబ్బారాయుడు




కరీంనగర్, సెప్టెంబర్ 27:కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మణీయమైనవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు పేర్కొన్నారు. బుధవారం పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ? కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు చేసిన పోరాటంలో కీలకపాత్ర పోషించారన్నారు. రాజకీయంగా శాసనసభ సభ్యుడిగా, శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా, మంత్రి గా వివిధ హోదాల్లో పనిచేశారన్నారు.

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు పోరాటంలో మంత్రి పదవికి సైతం రాజీనామా చేసి వారి వంతు నిరసన తెలియజేశారన్నారు. వారి జీవన విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం బాపూజీ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నదని, అంతేకాకుండా తెలంగాణలో ఏర్పాటు చేసిన ఉద్యానవన విశ్వవిద్యాలయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి వారిని గౌరవించిందన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు రాజు, లక్ష్మీనారాయణ, ఏ.వో. మునిరామయ్య, ఏసీపీలు జి విజయ్ కుమార్, ప్రతాప్, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్ ఇన్స్పెక్టర్, ఐటీ సెల్ ఇంచార్జి సరిలాల్, ఆర్.ఐ. లు సురేష్, రజినీకాంత్, కుమారస్వామి, శేఖర్ బాబు, శ్రీధర్ రెడ్డి, సీపీవో కార్యాలయ సెక్షన్స్ కి చెందిన సూపరింటెండెంట్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఫార్మా-మెడ్‌టెక్ రంగంలో పరిశోధన & అభివృద్ధి, ఆవిష్కరణలపై జాతీయ విధానాన్ని ఫార్మా-మెడ్‌టెక్ రంగంలో పరిశోధన & ఆవిష్కరణలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27:భారతదేశంలో, ఫార్మా-మెడ్‌టెక్ రంగంలో పరిశోధన ఉ అభివృద్ధి, ఆవిష్కరణలపై జాతీయ విధానాన్ని కేంద్ర రసాయనాలు ఉ ఎరువుల శాఖ మంత్రి డా.మన్‌సుఖ్ మాండవీయ ఆవిష్కరించనున్నారు. ఫార్మా-మెడ్‌టెక్ రంగంలో పరిశోధన ఉ ఆవిష్కరణలు (పీఆర్ఐపీ) ప్రోత్సహించే పథకాన్ని కూడా ఆయన ప్రారంభిస్తారు. మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖూబా, నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వి.కె. పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కేంద్ర ఔషధ విభాగం ఈ కార్యక్రమాన్ని రేపు ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో నిర్వహిస్తుంది. ఫార్మా-మెడ్‌టెక్ రంగంలో పరి శోధన ఉ అభివృద్ధిపై జాతీయ విధానం, రాబోయే దశాబ్ద కాలంలో ఈ రంగాన్ని 120-130 బిలియన్ డాలర్లకు పెంచడంలో సాయప డుతుంది. దీని ద్వారా జీడీపీలో ఈ రంగం సహకారం సుమారు 100 బేసిస్ పాయింట్లు పెరగవచ్చు. సాంప్రదాయ ఔషధాలు ఉ ఫైటోఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు సహా ఔషధ రంగంలో ఆర్‌డడీని ప్రోత్సహించడం ఈ విధానం లక్ష్యం. దేశీయంగా అభివృద్ధి చేసిన అత్యాధునిక ఉత్పత్తులు, సాంకేతికతల ద్వారా మూడు ముఖ్యమైన అంశాల్లో ఆర్‌డడీ ప్రోత్సహిస్తారు. ఆ అంశాలు: నియంత్రణ విధానాలను బలోపేతం చేయడం, ఆవిష్కరణల్లో పెట్టుబడులను ప్రోత్సహించడం, ఆవిష్కరణల కోసం సులభతర వ్యవస్థను సృష్టించడం. ఈ కార్యక్రమంలో విధాన నిర్ణేతలు, ఆరోగ్య సంరక్షణ రంగ నిపుణులు, విద్యావేత్తలు, మేధావులు, పరిశ్రమలు, మీడియా ప్రతినిధులతో పాటు ఇతర ప్రముఖులు పాల్గొంటారు. భారతదేశం నుంచి ఔషధాల ఎగుమతులు, విభాగాల వారీగా భారతదేశ ఎగుమతుల వాటా, ఈ విధానం అవసరం, లక్ష్యాలు, ముఖ్యమైన అంశాలు, పర్యవేక్షణ యంత్రాంగం గురించి వివరించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

# 2100 సంవత్సరం నాటికి అన్ని వ్యాధులకు నిర్మూలనే లక్ష్యం

## - ముందుకు వచ్చిన చాన్ జుకర్‌బర్గ్ సంస్థ

ఃన్యూఢిల్లీ సెప్టెంబర్ 27 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మనుషుల్లో నమోదు అయ్యే అన్ని రకాల వ్యాధులను నిర్మూలించే లక్ష్యం తో చాన్ జుకర్‌బర్గ్ సంస్థ ముందుకు వచ్చింది 2100 సంవత్సరం నాటికి అన్ని వ్యాధులకు చెందిన డేటా బేస్‌ను తయారు చేయాలని చాన్ జుకర్‌బర్గ్ సంస్థ చాన్ ఫౌండేషన్‌కు చెందిన చాన్ జుకర్‌బర్గ్ ఇన్సియేటివ్(సీజెడ్ఐ) దీనిపై ప్రకటన చేసింది. 2100 నాటికి కంప్యూటింగ్ సిస్టమ్‌ను డెవలప్ చేయాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పరిశోధకులు ఆ డేటాను స్టడీ చేసి వ్యాధుల నిర్మూలనకు ప్రయత్నం చేసే అవకాశాలు ఉన్నట్లు సీజెడ్ఐ తెలిపింది. మెటా సంస్థ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్, ఆయన భార్య ప్రిశ్చిల్లా చాన్ దీనిపై తాజాగా ప్రకటన చేశారు. కణాలను క్యాటలాగ్ చేసి, వాటి వల్ల కలిగే వ్యాధులపై స్టడీ చేయనున్నట్లు వెల్లడించారు. ఆ డేటాను వ్యాధుల చికిత్సకు సంబంధించిన కీలకమైన ఆవిష్కరణలకు వాడుకోనున్నట్లు తెలిపారు. ఈ శతాబ్దం చివరలోగా అద్భుతమైన ఆవిష్కరణలు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బయోమెడిసిన్‌లో ఎన్నో అవకాశాలు వస్తున్నట్లు చెప్పారు. కణాలను అధ్యయనం చేసే సామర్థ్యం ఉన్న డిజిటల్ మోడల్స్‌ను డెవలప్ చేస్తున్నామని, దీని ద్వారా పరిశోధకులు మన కణాల ప్రవర్తనను అంచనా వేయగలరని, వ్యాధుల సమయంలో కలిగే పరివర్తనలను గుర్తించగలరని జుకర్‌బర్గ్ తన ప్రటకనలో తెలిపారు.ః

